క్లుప్తంగా

## దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు



ఖాదర్‌లింగ స్వామి దర్గా

కౌతాళం: మండల కేంద్రంలో మత సామర స్యానికి ప్రతీకగా వెలసిన జగద్గురు ఖాదర్‌లిం గ స్వామి దర్గాకు గురువారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్ధలతో ఫాతె హాలు, ప్రార్థనల్ని జరుపుకున్నారు. దర్గా పరి సర ప్రాంతాల్లో భక్తులతో సందడి నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి సన్నిధిలో గడిపారు. అంతకుముందు తెల్లవా రుజామున ఐదు గంటలకు దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా చిష్తీ, పీఠాధిపతి ఖాదర్ బాష చిష్తీలు స్వామి సమాధికి గంధం పూసి ప్రత్యేక ఫాతెహాలు చేపట్టారు. అనంతరం భక్తులను దర్శనానికి వదిలారు. భక్తులందరికీ దర్గా ఆవరణలో అన్నదానం చేశారు.

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల జయకేతనం



విజయం సాధించిన విద్యార్థులతో అధ్యాపకులు

ఆదోని సెంట్రల్: రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఈ నెల 9, 10వ తేదీ కర్నూలు సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాలలో జరిగిన మహిళల గేమ్స్‌లో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు విజయం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్ గురువా రం తెలిపారు. వారు మాట్లాడుతూ.. పోటీలు నిర్వహించిన ప్రతి ఏటా తమ క్రీడాకారులు విజయం సాధిస్తున్నారన్నారు. విజయం సాధించడం ఇది మూడవసారి అన్నారు. అలాగే హ్యాండ్‌బాల్ పోటీల్లో గెలుపొందినట్లు తెలిపా రు. ఈ సందర్భంగా కళాశాల చైర్మెన్ విట్టా సతీష్‌కుమార్, కరెస్పాండెంట్ దైవాదీనం రెడ్డి, తదితరులు విద్యార్థులను అభినందించారు.

## అనాథాశ్రమంలో అన్నదానం

ఆదోనిఅర్బన్: పట్టణ శివారులోని జీవనజ్యోతి అనాథాశ్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ రిటైర్డ్ ఐటీఓ సి.ఆర్.స్వామి, సతీమణి జయశీలదేవి జ్ఞాప కార్థంగా గురువారం అన్నదానం చేశారు. అనా థాశ్రమంలోని అనాథలకు భోజనంతో పాటు నిత్యావసర సరుకులైన సబ్బు, కొబ్బరినూనె, దువ్వెన, తదితర ఏడు వస్తువులతో కిట్లను పం పిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఏటా అనా థాశ్రమంలో అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు.

## న్యాయవాదుల నిరాహార దీక్ష



ఆదోనిలో దీక్షలో కూర్చొన్న న్యాయవాదులు

ఆదోనిరూరల్: ఆదోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ బార్ అసోసియేషన్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా, ప్రతి పిటి షన్‌పై రూ.20 స్టాంప్ అతికించడానికి వ్యతిరే కంగా ఆదోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు దేవరాజ్, ఎల్.కె.జీవన్‌సింగ్, కళ్యాణ్‌రెడ్డి, విష్ణు, శ్రీధర్ రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ మేరకు న్యాయవాదులు నల్లబ్యాడ్జి ధరించి విధులకు హాజరయ్యారు. ప్రెసిడెంట్ అనితభాయ్, సెక్రటరీ అంజనప్ప, వైస్ ప్రెసిడెంట్ సవితరాణి, సీనియర్, జూనియర్ న్యాయాదులు పాల్గొన్నారు.

## కంటి చూపును కాపాడుకోవాలి



ఆదోనిలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆదోనిఅర్బన్: ఇండియన్ మెడికల్ అసోసియే షన్, లయన్స్ క్లబ్, అవోపా ఆధ్వర్యంలో ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా గురు వారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిం చారు. శిబిరంలో మెరుగైన కంటి చూపు కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్లు క్రిష్ణమూర్తి, ఉషారావు వివరించారు. వారు మాట్లాడుతూ.. ఎక్కువగా టీవీలు, ఫోన్లు చూడడం, కంటిలో చిన్నచిన్న రుగ్మతలు, కం టి జబ్బులను నిర్లక్ష్యం చేయడం, సరైన పోష కాహారం తీసుకోకపోవడం వల్ల కంటి జబ్బులు అధికమవుతున్నాయని చెప్పారు. కంటి జబ్బులకు మొదటి దశలోనే వైద్యం చేయించుకోవాలన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెం బర్ డాక్టర్ గోపీనాథ్, లయన్స్ క్లబ్ తరపున ఆర్‌సీ ప్రసాదరావు, ధర్మారెడ్డి, ఆదోని అవోపా పట్టణ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, సెక్రటరీ మిరియాల శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.

# సురక్షతో ప్రజల ముంగిటకే వైద్య సేవలు

- నాగలాపురంలో సురక్ష వైద్య శిబిరం
- 700 మందికి పైగా పరీక్షలు చేయించుకున్న రోగులు



నాగలాపురంలో మాట్లాడుతున్న వైద్యులు

ఆదోనిరూరల్: ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఇంటి ముంగిటకే వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటుందని ఎంపీడీఓ గీతావాణి సూచించారు. ఈ మేరకు గురువారం మండలం లోని నాగలాపురం గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వైద్యులు మయూర్‌కుమార్, వై.శేఖర్, నిస్సి గ్రేస్ తదితరులు 700 మందికి పైగా ఆరోగ్య పరీక్షలు చేసి వైద్య సేవలందించారు. 56 మందికి కంటి పరీక్షలు చేసి 18 మందికి కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను ఎంపీడీఓ పరిశీలించారు. ప్రజలు పౌష్టికాహారమైన ఆకుకూరలు, పప్పుదినుసులు తదితర వాటిని ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. ఈఓపీఆర్డీ నాగరాజు, సర్పంచ్ కోటా పరమేష్, ఆరోగ్య సిబ్బం ది పాల్గొన్నారు.

మంత్రాలయం: మండలంలోని వగరూరు గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. శిబిరంలో 447 మందికి వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు. పురుషులు 189, మహిళలు 258 మంది వైద్య సేవలు పొందారు. అలాగే 62 మందికి కంటి పరీక్షలు, 30 మంది గర్భిణులు, 23 మంది చిన్నారులు, విద్యార్థులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి కళ్ల ద్దాలు పంపిణీ చేశారు. ఎంపీడీఓ మణిమంజరి, వైద్యాధికారిణి గోవిందమ్మ, వైద్యులు సురేష్, రవీం ద్ర దీపక్, చైతన్య రెడ్డి రోగులకు చికిత్సలు నిర్వహిం చారు.

కౌతాళం: ఇంటి వద్దకే ఆరోగ్య సేవలు అందించడం పేదలకు వరం అని గుడికంబాలి గ్రామ సర్పంచ్ సిద్దేశ్, ఎంపీడీఓ సుబ్బారాజు అన్నారు. మండల పరిధిలోని గుడికంబాలిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 10వ రోజు క్యాంపును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. ప్రజలు వైద్యం కోసం ఇబ్బంది పడకుండా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామంలోనే ఉచి తంగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. వైద్య సేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సిబ్బంది న్యూట్రిషన్ స్టాల్‌ను ఏర్పాటు చేసి పౌష్టి కాహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్లు వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్, సుజాత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కోసిగి: మండల పరిధిలోని పెద్దభూంపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఆవ రణలో గురువారం ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ ఆధ్వ ర్యంలో డాక్టర్ మనోజ్ కుమార్ సమక్షంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు గట్టు భీమయ్య, లక్ష్మీరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఆ సచివాలయం పరి ధిలోని పెద్దభూంపల్లి, చిన్నభూంపల్లికి చెందిన 388 మంది ఓపీ ద్వారా వైద్య పరీక్షలు చేయించు కున్నారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని ఆరోగ్య శ్రీ కింద కర్నూలుకు రెఫర్ చేశారు. అలాగే ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహార స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజ లకు అవగాహన కల్పించారు. వైద్యాధికారులు నజీర్ అహ్మద్, రజిత, పీహెచ్ఎన్ కోటేశ్వరమ్మ, ఎం పీహెచ్ఈఓ శ్రీనివాసులు, ఎల్లప్ప, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



నాగలాపురంలో ఆరోగ్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది



గుడికంబాలిలో వృద్ధురాలికి కళ్లద్దాల పంపిణీ



వగరూరులో వైద్య సేవలందిస్తున్న సిబ్బంది



పెద్దభూంపల్లిలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

## టీడీపీ భూస్థాపితం ఖాయం



గ్రామస్తురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రదీప్‌రెడ్డి

కౌతాళం: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి అన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్య క్రమంలో భాగంగా గురువారం మండల పరి ధిలోని బాపురం గ్రామంలో రెండవ రోజు సర్పంచ్ శిల్ప, గ్రామ ఇన్‌చార్జ్ గురునాథ్‌రెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ఎన్ని కుట్రలు పన్నినా, ఆయన తన యుడు నారా లోకేష్ ఎన్ని పాదయాత్రలు చేసినా ఒరిగేదేమి లేదన్నారు. స్కిల్ డెవలప్‌మెం ట్ స్కాంలో చంద్రబాబు జైలుకు వెళ్లడంతో ప్రజలు టీడీపీని నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో పార్టీలన్నీ ఏకమై వచ్చినా వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల పథకాలే తమ పార్టీకి అఖండ విజయాన్ని అందిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పేదలు తమ ప్రభుత్వ హయాంలో ఎంతో సంతోషంగా ఉన్నారని తెలి పారు. ఎంపీపీ అమరేష్, ఎంపీడీఓ సుబ్బారా జు, స్థానిక నాయకులు జైపాల్ ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్రిష్ణమ్మా వాస్తవాలు తెలుసుకో!



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

ఆదోనిటౌన్: క్రిష్ణమ్మా వాస్తవాలు తెలుసుకొని మా ట్లాడు. అనవసరంగా బురదజల్లే ప్రకటనలు చేస్తే సహించం అని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి, దేవా, ఈశ్వర్‌రెడ్డి అన్నారు. మండిగిరి పంచాయతీ పరిధిలో సర్వేనం బర్ 352లో స్థలాన్ని పార్టీ నాయకులు కబ్జా చేశారని ఆరోపణలు చేయడం తగదన్నారు. గురువారం సర్వేనంబర్ 352 ప్లాట్ల వద్ద ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆ సర్వే నంబర్‌లో కొంతమంది డబుల్,త్రిబుల్ రిజిస్ట్రేషన్లు చేసి ప్లాట్లను అమ్ముకొని ప్రజలను మోసం చేశార న్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి టీడీపీ ఆదోని మాజీ ఇన్‌చార్జి గుడిసె క్రిష్ణమ్మ తన ఉనికిని చాటుకునేందుకే అధికార పార్టీ నాయకులు కబ్జా చేశారని చెప్పడం మంచి పద్ధతి కాదని, ఈ విషయంపై బహిరంగ సవాల్‌కు సిద్ధమేనని చెప్పారు. మొత్తం 420 మంది బాధితులు ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి వద్దకు వచ్చి గోడు వెళ్లబోసు కోగా ఒక్కొక్కరికి రూ.1.60 లక్షలు ఇప్పించి అం డగా నిలిచారన్నారు. ఇష్టారాజ్యంగా వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని హితవుపలికారు.

# ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ



అందుకున్న స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

ఆదోని సెంట్రల్: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎం ఎంఎస్) పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను ఆంధ్రప్రదేశ్ పుర పాలక ఉపధ్యాయుల సమాఖ్య ఆధ్వర్యంలో నెహ్రూ మోమోరి యల్ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు అలీంసిద్దిఖీ గురువారం పంపిణీ చేశారు. ఉపాధ్యాయుడు రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏ మాత్రం తీసిపోకుండా విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలి పారు. మెటీరియల్ ద్వారా విద్యార్థులు మెరుగైన సాధన చేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఎన్ ఎంఎంఎస్‌కు అర్హత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ఏడాదికి రూ.12 వేలు స్కాలర్‌షిప్ అం దిస్తుందని తెలిపారు. సీనియర్ నాయకులు దస్త గిరి, ఆనంద్, రమేష్‌రావు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, ఎలా చదివితే మంచి మార్కులను స్కోర్ చేయగలమనే అంశాలను విద్యార్థులకు వివరిం చారు. మెటీరియల్ పంపిణీ చేసిన ఆంధ్రప్రదేశ్ పుర పాలక ఉపాధ్యాయుల సమాఖ్య పట్టణ అధ్యక్షులు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జంగం బసవరాజు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# చురుగ్గా ఎస్‌ఎస్ ట్యాంకు పనులు



మరమ్మతు పనులు జరుగుతున్న దృశ్యం

ఆదోనిటౌన్: ఆదోని పట్టణానికి తాగునీటిని అందిం చే బసాపురం ఎస్‌ఎస్ ట్యాంకు మరమ్మతు పనులు చురుగ్గా సాగుతున్నాయి. మున్సిపల్ జనరల్ ఫం డ్స్, అమృత్ పథకం కింద మంజూరైన నిధులతో కుంగిపోయిన చెరువు కట్ట పనులు చేపడు తున్నారు. వచ్చేనెలా 15వ తేదీ నాటికి పనులు పూర్తి చేస్తామని ఇంజినీరింగ్ శాఖ అధికారులు తెలి పారు. ప్రస్తుతం చెరువు అడుగుభాగంలో పనులు జరుగుతుండడం వల్ల తాత్కాలికంగా నీటి సర ఫరాను నిలిపివేశామని, మరో వారం రోజుల్లోగా మరమ్మతు పనులు పూర్తి చేసి నీటి పంపింగ్‌ను ప్రారంభిస్తామని వివరించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఇంజినీరింగ్ శాఖ అధికా రులు, వైఎస్సార్‌సీపీ నాయకులు సింహం నాగేంద్ర తదితరులు మరమ్మతు పనులు జరిగే ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు కోసిగి విద్యార్థులు



ఖోఖో పోటీలకు ఎంపికైన కందుకూరు విద్యార్థులు



ఇషాక్



మహారాజ్

కోసిగి: మండల కేంద్రానికి చెందిన నూర్ అహ్మద్ కుమారుడు ఇషాక్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 11వ తేదిక కర్నూలు అవు ట్‌డోర్ స్టేడియంలో జిల్లా స్థాయి సెలక్షన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఆ విద్యార్థి ఈనెల 22వ తేది నుంచి నవంబర్2వ వరకు ఎమ్మిగనూరులో శిక్షణలో పాల్గొంటున్నట్లు తెలిపారు. అలాగే కోసిగి ఏపీ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న మహారాజ్ అనే విద్యార్థి 3 కిలోమీటర్లు పరుగు పం దెం పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సి పాల్ సమీరా రెడ్డి తెలిపారు. అలాగే మండల పరి ధిలో కందుకూరు జిల్లా ఉన్నత పాఠశాల నుంచి శివాంజల్, మైత్రి, విజయలక్ష్మి, హనుమక్క ఇటీవల జిల్లా స్థాయిలో పగిడ్యాలలో జరిగిన ఖోఖో పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పీఈటీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

కౌతాళం: మండల పరిధిలోని ఉరుకుంద జెడ్పీ పాఠశాల విద్యార్థులు సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యా యురాలు సునీతాదేవి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ అండర్ 14-17లో తమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న హైమవతి, గాయత్రి, హనుమంతు, రామకృష్ణ ఎంపికై నట్లు ఆమె తెలి పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేశారు. అలాగే వ్యాయమ ఉపాధ్యాయులు ఈరన్న, రమేష్ లను అభినందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చంద్రబాబంటే స్కాంలు.. జగనన్నంటే స్కీమ్‌లు



నిజాముద్దీన్ కాలనీలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న మనోజ్‌కుమార్ రెడ్డి

ఆదోనిటౌన్: మాజీ సీఎం చంద్రబాబునాయుడు అంటే ముందుగా స్కాంలే గుర్తుకొస్తాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంటే ప్రతి నోటా వినబడేది సంక్షేమ పథకాలేనని మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, వైఎస్సార్‌సీపీ యువనాయకుడు మనోజ్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా 38, 39 వార్డుల పరి ధిలోని నిజాముద్దీన్ కాలనీ, హనుమాన్‌నగర్ ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి వారు పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి అవ్వా, తాత, అన్నా, అమ్మా అంటూ పలకరిస్తూ వారి సమస్య లను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. అభివృద్ధి, ప్రతి ఇంటికి చేకూరిన లబ్ధి వివరాలకు సంబంధించిన బుక్‌లెట్‌ను అందిస్తూ ముందుకు సాగారు. కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. వాటిని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి దృ ష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో స్కాంలలో ఇరుక్కొని మాజీ సీఎం చంద్రబాబునాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారని, నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతూ సీఎం జగనన్న ప్రజల గుండెల్లో చోటు సంపాదించారని మనోజ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు దేవా, కార్పొరేషన్ డైరెక్టర్లు రేణుక, మంజుల, కౌన్సిలర్లు సురేష్, గోవిందు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి శ్రీల క్ష్మి, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, అధికారులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య



మృతి చెందిన శేఖన్న

ఆదోనిఅర్బన్: హొళగుంద మం డలం హెబ్బటం గ్రామానికి చెందిన రైతు శేఖన్న (62) అప్పుల బాధతో పురుగుమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. భార్య విజయమ్మ తెలిపిన వివరాలు.. శేఖన్న కుటుంబానికి హెబ్బటంలో ఏడు ఎకరాల పొలం ఉంది. మిరప పంట సాగు చేయగా పంట సరైన దిగుబడి రాలేదు. పెట్టుబడుల కోసం లక్షల్లో ఖర్చయ్యింది. దీంతో మనస్తాపానికి గురైన శేఖన్న బుధవారం రాత్రి పొలంలోనే పురుగు మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబసభ్యులు విషయం తెలుసుకుని వెంటనే ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

## జగనన్న కాలనీలో వీధి దీపాల ఏర్పాటు



జగనన్న కాలనీలో వెలుగుతున్న ఎల్‌ఈడీ బల్బులు

కోసిగి: స్థానిక ఏపీ మోడల్ స్కూల్ సమీపంలోని జగనన్న కాలనీల్లో వీధి దీపాలు వెలుగులు విరజి మ్ముతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సొం తింటి కలను నెరవేర్చే దిశగా ప్రతి గ్రామంలో కొత్తగా జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణాలు చేపట్టిం ది. ఆ కాలనీలలో ఇళ్ల నిర్మాణాలతో పాటు రోడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ వసతి అన్ని రకాల మౌలిక వసతులను ప్రభుత్వం వేగంగా కల్పిస్తోంది. ఇందులో భాగంగా కోసిగిలోని జగ నన్న కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ఎల్‌ఈడీ బల్బులు అమర్చారు. ఎమ్మెల్యే వై.బాల నాగిరెడ్డి హౌసింగ్ శాఖ, ఎన్ఆర్ఈజీఎస్, విద్యుత్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించి పనులు వేగవంతం చేసేందుకు కృషి చేశారు. వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో కాలనీ వాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## 17న జాబ్ మేళా

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక మహాయోగి లక్ష్మమ్మవ్వ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 17వ తేదీన ఏపీ నైపుణ్యాభివృద్ధి, శిక్షణా శాఖ, తమ కళాశాల సంయుక్తంగా జాబ్‌మేళా నిర్వ హిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహబు బ్‌బాష గురువారం తెలిపారు. 10వ తరగతి, ఇం టర్, డిగ్రీ చదివిన 18 – 35 ఏళ్ల వారు అర్హులని, జాబ్‌మేళాకు విద్యార్హతల సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

# నేటి సురక్ష వైద్య శిబిరాల షెడ్యూల్

| మండలం | గ్రామం | స్థలం |
|---|---|---|
| ఆదోనిటౌన్ | షరాఫ్‌బజార్ | అర్బన్‌హెల్త్‌సెంటర్ |
| ఆదోని | సాంబగల్లు | గ్రామ సచివాలయం |
| కోసిగి | కోసిగి-1 | ప్రభుత్వ ఉన్నత పాఠశాల |
| కౌతాళం | కాత్రికి | గ్రామ సచివాలయం |
| మంత్రాలయం | రచ్చుమర్రి | గ్రామ సచివాలయం |

ఆదోని సెంట్రల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏఎన్ ఎంలు ఆశావర్కర్లు ఇంటింటి సర్వే చేసి కుటుంబసభ్యుల ఆరోగ్య వివరాలు నమోదు చేస్తుండగానే మరో పక్క అధి కారులు వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవలందిస్తున్నారు. ఆరోగ్యశ్రీ కార్డు వల్ల ఉపయోగాలు, వాటిని ఎలా ఉపయోగించాలనే అంశాలను ప్రజలకు తెలియ జేస్తున్నారు. ఆదోని, మంత్రాలయం నియోజక వర్గాల్లో శుక్రవారం జరిగే సురక్ష వైద్య శిబిరాల షెడ్యూల్‌ను గురువారం అధికారులు విడుదల చేశారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన



మాట్లాడుతున్న దేశాయ్ చంద్రన్న

ఆదోనిఅర్బన్: సమాచార హక్కు చట్టం-2005 రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించిన వజ్రాయుధం అని, ఈ చట్టం ద్వారా అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపవచ్చని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవే దిక జిల్లా అధ్యక్షుడు దేశాయ్ చంద్రన్న, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగరా జుగౌడ్ అన్నారు. సమాచార హక్కు చట్టం 18వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక సాయి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగా హన కల్పించారు. వారు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం, పాలనలో పారదర్శకత, ప్రజలకు, అధికారులు జవాబుతనంగా ఉండడం కోసం ఈ చట్టం రూపొందించడం జరిగిందన్నారు. చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయంలోని సమాచా రాన్ని ఏ విధంగా సేకరించాలో తెలియజేశారు. కళా శాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆదోని సెంట్రల్: స్థానిక ఆర్ట్స్ కళాశాలలో గురు వారం సమాచార హక్కు చట్టం దినోత్సవం పురస్క రించుకొని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకుడు బాల స్వామి మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం గురించి వివరించారు. అధ్యాపకుడు వెంకటరామి రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.


# టీడీపీ శ్రేణుల అరాచకం



టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడిన వ్యక్తిని పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు చంద్రకాంత్‌రెడ్డి

ఆదోనిఅర్బన్: మండలంలోని చిన్నపెండేకల్ గ్రామం లో గురువారం సాయంత్రం పది మంది టీడీపీ శ్రేణులు వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఇంటికి వెళ్లి హత్య చేసేందుకు ప్రయత్నించారు. కారంపొడి చల్లి కొడ వలితో దాడి చేయడంతో నలుగురికి తీవ్ర గాయాల య్యాయి. బాధితుడు వెంకటేష్ తాలూకా పోలీసులకు తెలిపిన వివరాలు.. తాను ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నానని, గురువారం మధ్యాహ్నం ఆదోని ఆటో స్టాండులో చిన్నపెండేకల్‌కు వెళ్లేందుకు ఇద్దరు ప్యాసింజర్లను ఎక్కించుకోవడంతో గ్రామానికి చెందిన రౌడీషీటర్, టీడీపీ నాయకుడు లక్ష్మన్న చొక్కా పట్టుకుని దాడి చేశారన్నారు. తాను అక్కడి నుంచి వెళ్లి పోగా సాయంత్రం లక్ష్మన్న, వారి కుటుంబ సభ్యులతో పాటు రామంజిని, చంద్ర, శంకర్, శాంతమ్మతో పాటు మొత్తం పది మంది తన ఇంటికి వచ్చి బయటకు లాగి కారం పొడి చల్లి కొడవలితో దాడి చేశారని తెలిపారు. అడ్డుకునేందుకు వచ్చిన కుటుంబ సభ్యులు జయరాం , ఉప సర్పంచ్ లక్ష్మన్న, రంగన్నపై కూడా దాడి చేసి గాయపరిచారని చెప్పారు. వారి దాడిలో గాయపడిన నలుగురిని బంధువులు ఆదోని ఏరియా ఆస్పత్రికి తర లించారు. వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తు న్నారు. గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను పార్టీ పట్టణ గౌరవాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి పరామర్శిం చారు. ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్న వెంకటే ష్‌పై టీడీపీ గూండాలు దాడి చేయడం దారుణమ న్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు రామలింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ కిట్లు మంజూరు



కిట్లు అందజేస్తున్న ఎంఈఓ-2 నాగేశప్ప

కోసిగి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్లను మంజూరు చేసిందని ఎంఈ ఓ-2 నాగేశప్ప తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మా ర్సీ కార్యాలయంలో బాలుర ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఖలీల్ అహ్మద్‌కు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల వారీగా కేటాయించిన స్పోర్ట్స్ కిట్లను విద్యార్థులు ఉపయోగించుకునేలా చూడాలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా ఉపాధ్యాయులు కృ షి చేయాలన్నారు. చింతకుంట పాఠశాల హెచ్‌ఎం నాగన్న, పీడీ రాజారాం, పీఈటీ ఈరన్న, సీఆర్‌పీ ఉసేని ఎంఐఎస్ కోఆర్డినేటర్ వీరారెడ్డి ఉన్నారు.